# మక్కా విజయ యుద్ధంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో కలిసి మక్కాలో ప్రవేశించుట మరియు అబూసుఫ్యాన్ ఇస్లాం స్వీకరించు ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 27.06.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సిర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشْهَدُ أَنْ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ○ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ○ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ○ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠించిన అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యం రహస్యంగా మక్కాకు సమీపాన చేరుకొని గుడారం వేయు ప్రస్తావన జరుగుతుండెను. వారు స.అ.స. పది వేల చోట్ల మండుతున్న పొయ్యిలను అంటింపజేయించిరి. అబూసుఫ్యాన్ అతని సహచరులు ఈ విషయాన్ని చూసి తీవ్ర ఆందోళనకు గురైనారు. దీని కొన్ని వివరాలు ఇంతకు ముందు ప్రస్తావించబడినవి. మరికొన్ని విషయాలను ఇప్పుడు ప్రస్తావింతును.

ఈ వివరాలను హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఒక చోట ఇట్లు ప్రస్తావించారు. అబూసుఫ్యాన్‌కు హజ్రత్ అబ్బాస్ (రజి) చిరకాల మిత్రులుగా ఉండిరి. అందుకే వారు అతణ్ణి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకొని వెళ్ళాలని ఒప్పించి, తమ ఒంటెపై కూర్చోబెట్టుకొని వారి సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశానికి చేరుకొనిరి. అబూసుఫ్యాన్ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని ఇస్లామీ సైన్య కీర్తి, వైభవాన్ని చూసి ఆశ్చర్యం, భయానికి గురయ్యెను. అతని హృదయంలో గట్టి మార్పు కలిగెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి వెడలగొట్టబడిన ఏడు సంవత్సరాల క్రిందటి విషయాన్ని అతడు స్మరించుకుంటుండెను. నేడు అదే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎలాంటి హింస, దౌర్జన్యానికి పాల్పడకుండానే పది వేల సైనికులతో కూడిన సైన్యంతో తిరిగి వచ్చిరి. అబూసుఫ్యాన్ పరిస్థితిని చూసిన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇతణ్ణి నేటి రాత్రి హజ్రత్ అబ్బాస్ (రజి) వెంట ఉండనివ్వండి. తద్వారా అతడు స్వయాన పరిస్థితులను తిలకించి అర్థం చేసుకుంటాడు. ఫజ్ర్ సమయంలో ముస్లింలను వుజూ చేస్తుండగా, వరుసలలో నిలబడి నమాజ్ చేస్తుండగా చూసి నా కొరకు ఇదేదో క్రొత్త శిక్ష అని అబూసుఫ్యాన్ భయపడిపోయెను. హజ్రత్ అబ్బాస్ (రజి) అతనికిట్లు చెప్పిరి. ఇది నమాజ్. నమాజ్ సమయంలో వేలాది ముస్లింలను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరిస్తు రుకు, సజ్దాలు చేస్తుండగా చూసి హజ్రత్ అబ్బాస్ (రజి)తో అబూసుఫ్యాన్ ఇట్లనెను. నేను కిస్రా, కైసర్ రాజుల ఆస్థానాలను చూశాను. కానీ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట ఉన్న ఇలాంటి విశ్వసనీయ జాతిని చూడలేదు. హజ్రత్ అబ్బాస్ (రజి) మరల ఇట్లనిరి. ఇప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను క్షమించాలని నువ్వు మనవి చేయుట మంచిది. నమాజ్ ముగిసిన తర్వాత అబూసుఫ్యాన్‌ను తీసుకొని హజ్రత్ అబ్బాస్ (రజి) దైవ ప్రవక్త సల్లల్లాహు

అలైహి వసల్లం వద్దకు చేరుకొనిరి. దైవ ఏకత్వం, ప్రవక్తుత్వంను విశ్వసించుట గురించి అబూసుఫ్యాన్‌ను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించిరి. అబూసుఫ్యాన్ దైవ ఏకత్వాన్ని విశ్వసించాడు. కాని ప్రవక్తుత్వం గురించి కొంత అనుమానాన్ని వ్యక్తపరిచెను. వాస్తవానికి అతని సహచరులు హకీమ్ బిన్ హిజామ్ మరియు మరొక వ్యక్తి ఇస్లాం స్వీకరించిరి. తర్వాత అబూసుప్యాన్ కూడా ఇస్లాం స్వీకరించాడు. కాని మక్కా పూర్తిగా జయించబడిన తర్వాతనే అతనికి పూర్తి సంతృప్తి కలిగినది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో హకీమ్ బిన్ హిజామ్ ఇట్లు ప్రశ్నించెను. తమ జాతినే నాశనం చేయుటకు ఈ సైన్యాన్ని మీరు తీసుకొని వచ్చారా? దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు వివరించిరి. మక్కా ప్రజలు హింసకు, వాగ్దానభంగానికి పాల్పడ్డారు, పవిత్ర ప్రాంతంతో రక్తపాతానికి ఒడిగట్టారు. అందుకే ఈ చర్య అనివార్యమయ్యెను. అయినను వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు స్పష్టం చేసిరి. ఖడ్గం లేపనివారు, తమ ఇండ్లకు పరిమితమైన వారు సురక్షితంగా ఉందురు. అబూసుప్యాన్ లేదా హకీమ్ బిన్ హిజామ్ లేదా మస్జిదె హరాంలో ఆశ్రయం పొందిన వారికి శాంతి ప్రసాదించబడును.

అబూసుఫ్యాన్ ఇస్లాం ఇంకా బలహీనంగా ఉందనే అనుమానాన్ని హజ్రత్ అబ్బాస్ (రజి) వ్యక్తపరచిరి. ఇస్లామీ సైన్యాన్ని అతడు స్వయాన తన కండ్లతో దర్శించుటకు అతణ్ణి ఆపుకోవాలని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. కావున అబూసుఫ్యాన్‌ను ఒక లోయ ప్రాంతంలో హజ్రత్ అబ్బాస్ (రజి) ఆపుకొనిరి. అక్కడి నుండి తెగల సైన్యములు వెలుతుండెను. ఇస్లామీ సైనిక అద్భుత శక్తిని అబూసుఫ్యాన్ తిలకించెను. అన్సార్ సైనిక నాయకుడు హజ్రత్ సాద్ బిన్ ఇబాదహ్ (రజి) ఉత్సాహంతో ఇట్లనిరి. నేడు యుద్ధ దినము. నేడు కాబా పవిత్రత పని చేయదు. దానిపై వ్యాఖ్యానిస్తు అబూసుఫ్యాన్ ఇట్లనెను. నేటి దినం వినాశనపు రోజు అగుతుందా. అనంతరం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వయాన ఒక సైన్యంతో వచ్చిరి. దాని పతాకం హజ్రత్ జుబైర్ బనిల్ అవ్వామ్ (రజి) వద్ద ఉండెను. మరొక కథనం ప్రకారం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అబూసుఫ్యాన్ వద్ద నుండి వెళ్లినప్పుడు అతడిట్లనెను. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! తమరు తమ జాతిని హత్య చేయాలని ఆదేశించారా? సాద్ బిన్ ఇబాదహ్ ఇట్లు పలికిన విషయం మీకు తెలియదా! నేను మీ జాతి గురించి మీకు అల్లాహ్ తఆలా నామాన్ని గుర్తు చేయిస్తున్నాను. తమరు ప్రజలందరి కంటే ఎక్కువ పవిత్రులు, బంధుత్వాన్ని కొనసాగించువారు, కరుణించువారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. సాద్ తప్పుగా మాట్లాడాడు. నేటి రోజు కరుణించు రోజు. నేడు అల్లాహ్ తఆలా కాబాకు గౌరవం ప్రసాదించును. అల్లాహ్ తఆలా ఖురైష్‌కు నిజమైన గౌరవం అందించును. హజ్రత్ సాద్ (రజి)కు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సందేశం పంపి, వారితో పతాకం తీసుకొని వారి కుమారులైన హజ్రత్ ఖైస్ రజియల్లాహు అన్‌హుకు ప్రసాదించిరి.

దీని గురించి హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లు ఉపదేశించిరి. ఈ విధంగా వారు స.అ.స. మక్కా ప్రజలను సంతృప్తి పరుస్తు అన్సార్ మనసులు గాయపడకుండా కూడా రక్షించిరి. ఖైస్ మీద మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సంపూర్ణ నమ్మకము కూడా ఉండెను. ఎందుకనగా ఖైస్ చాలా సత్యస్వభావికులైన యువకులుగా ఉండిరి. ఇబ్నె అబీ షైబ ఇట్లు ఉల్లేఖించారు. హజ్రత్ అబ్బాస్ (రజి) ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు నాకు అనుమతి ఇచ్చినచో నేను మక్కా ప్రజల వద్దకు వెళ్ళి వారిని ఆహ్వానింతును. వారికి మీరు శాంతి ప్రసాదించండి. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్లటి షహ్‌బా నామం గల సంకర గాడిదపై సవారై హజ్రత్ అబ్బాస్ (రజి) బయలు దేరిరి. వారు మక్కాలో ప్రవేశించి, ఇట్లు ప్రకటించిరి. ఓ మక్కా ప్రజలారా!

ఇస్లాం స్వీకరించండి! మోక్షం పొందుతారు. మీరు ఎదురించ గల శక్తి మీకు లేని పెద్ద సైన్యం మీ దగ్గరికి చేరుకున్నది.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లు ఉపదేశించారు. మక్కా ప్రజల మోక్షం కొరకు నేనొక మార్గాన్ని కనుగొన్నానని అబూసుఫ్యాన్ తన మనసులో సంతృప్తిగా ఉండెను. హింద నామం గల అతని భార్య ఇస్లాం ఆరంభం నుండే ముస్లింలతో కోపం, ఆగ్రహ వేశాల్ని కలిగిన శిక్షణ ఇస్తుండెను. అవిశ్వాసి అయినను వాస్తవానికి ఆమె ఒక వీర వనిత. ఆమె ముందుకు వచ్చి తన భర్త గడ్డం పట్టుకొని మక్కా ప్రజలను సంబోధిస్తు ఇట్లు మొత్తుకోవడం మొదలు పెట్టెను. రండి! ఈ పిచ్చి వృద్ధుణ్ణి హత్య చేయండి. తమ ప్రాణాలు, తమ నగర గౌరవం కొరకు పోరాడుతు తమ ప్రాణాలను అర్పించండని మీకు చెప్పే బదులు మీలో శాంతిని ప్రకటిస్తున్నాడు. ఆమె చర్యలను చూసి అబూసుప్యాన్ ఇట్లనెను. పిచ్చిదానా! ఇలా మాట్లాడనికి ఇది తగిన సమయం కాదు. వెళ్లు తన ఇంట్లో దాక్కునొము. మొత్తం అరబ్బులు ఎదురించు శక్తి లేని సైన్యాన్ని నేను చూశాను.

ఇస్లామీ సైన్యం మక్కాలో ప్రవేశించు సంఘటన బుఖారిలో ఇట్లు వ్రాయబడింది. హజ్రత్ ఉర్వ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. వారు స.అ.స. హజ్రత్ జుబైర్ రజియల్లాహు అన్హును ఇట్లు ఆదేశించారు. మక్కా ఎగువ ప్రాంతమైన కదా నుండి ప్రవేశించుము. నువ్వు నీ పతాకాన్ని హజూన్‌లో పాతి నేను వచ్చేంత వరకు తమ ప్రాంతాన్ని వీడకుము. సైన్యపు కుడి భాగంలో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) నియమించబడిరి. వారి (రజి) బృందంలో అస్లం, సులైమ, ఘఫార్, ముజైన, జుహైనహ్ లాంటి తెగలు ఉండెను. వారు (రజి) పవిత్ర మక్కా క్రింది ప్రాంతం నుండి ప్రవేశించాలని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. సమీప గృహాల వద్ద పతాకాన్ని పాతాలని వారు స.అ.స. ఆదేశించిరి. పదాతి దళం మీద హజ్రత్ అబూఉబైదహ్ బిన్ అల్‌జర్రాహ్ (రజి)ను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నియమించిరి. యుద్ధం చేయకుండా తమ చేతులను ఆపుకోవాలని, తమతో పోరాడిన వారితో మాత్రమే పోరాడండని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ సైన్యాధ్యక్షులను ఆదేశించిరి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో ప్రవేశిస్తున్నప్పుడు మక్కాలోని కొందరు నాయకులు ఉదా॥ సఫ్వాన్, ఇక్రమ, సుహైల్ వంటి వారు ముస్లింలతో యుద్ధం చేయుటకు సన్నాహాలు చేసుకొని ఖందమ ప్రాంతంలో ఖురైష్, బనూ బకర్, హజీల్ ప్రజలను సమావేశపర్చిరి. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) శక్తినుపయోగించి మక్కాలో ప్రవేశించలేరని వారు ప్రమాణాలు చేస్తుండిరి. బనూబకర్‌లోని ఒక వ్యక్తి జిమాష్ బిన్ ఖైస్ ఎంతో గర్వంతో సిద్ధమయ్యెను. కాని అతని భార్య అతణ్ణి ఇట్లు హెచ్చరించెను. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పోరాడుట సాధ్యం కాదు. అనంతరం అతడు కూడా ఖందమ చేరుకున్నాడు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) సైన్యం అక్కడి నుండి మక్కాలో ప్రవేశించదలచి నప్పుడు అన్యారాధకులు అడ్డుకొన్నందున యుద్ధం మొదలయ్యెను. ఫలితంగా బనూ బకర్‌లోని 20, హజీల్‌లోని ముగ్గురు. నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయిరి. తద్వారా శత్రువులకు ఘోర పరాజయం ఎదురయ్యెను. వారు అటు ఇటు చెల్లాచెదురైరి. జిమాష్ బిన్ ఖైస్ కూడా మైదానాన్ని వీడి పారిపోయి ఇంటికి చేరుకొనెను. తలుపు మూసి వేయాలని తన భార్యకు చెప్పెను. భార్య అతణ్ణి ఎత్తిపొడిచెను. జిమాష్ పశ్చాత్తాపంతో పంద్యం పాడెను. దాని భావం ఇట్లు గలదు. ఖందమ యుద్ధాన్ని చూసినచో సఫ్వాన్, ఇక్రమ అందరు పారిపోయిన విషయం తెలుసుకొందువు. ఖడ్గాలు వారి తలలపై నాట్యమాడుతున్నవి.

హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) అశ్వరోహణుల నుండి ఇద్దరు హత్యకు గురైనట్లు బుఖారిలో

వ్రాసి ఉంది. మక్కా వారు శాంతిని పొందుతున్న ఈ ఘడియలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ వీరాభిమానులు, ప్రాణత్యాగం చేయు అనుచరులను మరచిపోలేదు. కొన్ని సంవత్సరాల క్రితం మక్కా వీధులలో చేయబడిన హింసలు, దౌర్జన్యాలు గుర్తుకు వస్తుండెను. ఆ బిలాల్ (రజి) కూడా, అతణ్ణి తాళ్ళతో కట్టి వేసి, ఇక్కడే రాళ్ళతో కూడిన వీధులలో ఈడ్చుకెళ్ళబడేవారు. నేడు ఆ బిలాల్ (రజి) విజయం సాధిస్తున్న సైన్యంలో పాల్గొనిరి. వారి మనసులో కూడా హింస, దౌర్జన్యపు దృశ్యాలు గుర్తుకు వస్తుండెను. వారు స.అ.స. అందుకు ప్రతీకారం తీసుకొనుట అనివార్యంగా భావించి, ఎంతో అందంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతీకారం తీసుకొనిరి. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లు ఉపదేశించారు. మక్కా విజయ సందర్భంన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బిలాల్ (రజి) సోదరడుడు అబీ రవాహ (రజి)కు పతాకమిచ్చి ఈ పతాకం నీడన వచ్చిన వ్యక్తికి శాంతి ప్రసాదించబడునని ప్రకటించిరి. ఇలాగే బిలాల్ (రజి)ను ఆదేశించిరి. వారు స్వయంగా మక్కా వీధులకు వెళ్ళి ఈ విషయాన్ని ప్రకటించవలెను. ఈ చర్య చాలా వివేకపూర్వమైన మరియు ఇస్లామీ ప్రవర్తనల ఆచరణగా నిలిచెను. బిలాల్ (రజి) మక్కా వీధులలోనే హింసకు, రక్తపాతానికి గురైరి. కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖడ్గంతో ప్రతీకారం తీసుకోలేదు. అంతటితో ఆగక శాంతి ప్రకటనకు ప్రతినిధిగా నిలిపిరి. ఈ చర్య వలన బిలాల్ (రజి) మనసులోని ప్రతీకార అగ్ని ప్రేమ, గౌరవంలో మారెను. బిలాల్ (రజి) అప్పుడు ఇట్లు భావిస్తుండిరి. ఒకప్పుడు వారు బానిసగా ఉండిరి, అవమానానికి గురవుతుండిరి, నేడు అదే ప్రజలకు శాంతి ఆశ్రయమిస్తుండిరి. ఈ ప్రతీకారం హజ్రత్ యూసుఫ్ (అ) ప్రతీకారం కంటే చాలా గొప్పగా ఉండెను. ఎందుకనగా హజ్రత్ యూసుఫ్ (అ) సోదరులను క్షమించిరి. కాని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన జాతిని ఒక బానిస ద్వారా క్షమించిరి. ఈ చర్య కేవలం ఇస్లామీ నీతి, నిజాయితికి గొప్ప ఉదాహరణగా నిలవడమే కాక ఒక బలహీన పీడితునికి సాటిలేని గౌరవ, మర్యాదలు లభించెను. ప్రపంచ చరిత్రలో ఇది ఎప్పటికి గుర్తించబడును.

ముగింపులో హుజూరె అన్వర్ ఇట్లనిరి. మన ప్రియతమ నాయకుడు ప్రతీకారం తీర్చుకొను గొప్ప ఆదర్శం ఇట్లుండెను. అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వఅలా ఆలి ముహ్మదిన్ వబారిక్ వసల్లిమ్ ఇన్నక హమీదుమ్మజీద్. ఇంకా ఇట్లనిరి. మక్కాలో ప్రవేశించు ప్రాతమిర ప్రస్తావన ఇది. తర్వాత మరిన్ని వివరాలు ప్రస్తావించబడును. ఇన్షాఅల్లాహ్.

ఖుత్బా ముగింపులో గౌ॥ అమీనా షహ్నాజ్ భర్త గౌ॥ ఇనాముల్లాహ్ గారు ఆఫ్ లాహోర్ గారి సద్గుణాలను ప్రస్తావించి నమాజ్ తర్వాత ఆమె పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ۔ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ
اَعْمَالِنَا۔ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ۔ وَنَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ
وَرَسُوْلُهٗ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِى الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ
وَالْبَغْيِ۔ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ۔ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔